నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 4, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు



# ఎత్తిపోతల పథకాలకు నిధుల మంజూరు

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న మంత్రి ఉత్తం



**ప్రభాతవార్త,సూర్యాపేట :** ఎన్నికల హామీలు ఇచ్చిన హామీ మేరకు అనంతగిరి మండలంలో శాంతినగర్ గ్రామానికి కోదాడ మండలంలో రెడ్లకుంట్ల గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేసినట్లు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. పథకాల ద్వారా చివరి ఆయకట్టు రైతుల పొలాలకు నీరందించాడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరగిరి, కోదాడ మండలాలలో పరిధిలోని రైతులకు లాభం చేకూరుతుందన్నారు.



# ఈ ప్రభుత్వమైనా గుర్తించేనా..?

- వీఆర్ఏ వ్యవస్థ పునరుద్దరణకై ఎదురుచూపులు
- గత ప్రభుత్వం విఆర్ఎలకు అన్యాయం
- ఇతర శాఖలకు తరలింపు
- నేటికి వేతనాలు రాని వైనం
- వీఆర్ఏ వ్యవస్థ పునరుద్దరించాలని వేడుకోలు

**నల్లగొండ, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో రెవెన్యూ శాఖతో పాటు గ్రామాల్లో విఆర్ఏ లేని లోటు ఎంతగానో ఏర్పడుతుందని అధికారులతో పాటు గ్రామాల ప్రజలే తెలుపుతున్నారు.గత ప్రభుత్వం విఆర్ఎలను ఇతర శాఖలోకి బదిలీ చేసినప్పటికీ అందులో అనేకమందిని ఆయా శాఖలలో పూర్తిస్థాయిలో బదిలీకాలేక ఇప్పటికీ వేతనాలు రాలేక విఆర్ఎలు సతమతమవుతూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గత ప్రభుత్వం విఆర్ఎల సర్దుబాటు కోసం జివో నం.81 తెచ్చింది ఆ జీవో ద్వారా 61 సంవత్సరాల వయస్సుపై బడిన వారు,61 సంవత్సరాల వయస్సులోపు ఉన్న వారు అనే రెండు వర్గాలను సృష్టించింది 61 సంవత్సరాలు పై బడిన విఆర్ఏ వారసులకు వరి విద్యార్హత బట్టి ఓఎన్డి,రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు ఇవ్వాలి అని,61 సంవత్సరాలు లోపు ఉన్న విఆర్ఎలందరిని ఇతర శాఖలో వారి విద్య అర్హతను బట్టి ఓఎస్డి రికార్డు అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది.

వివరాలు 2లో..

# ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క




**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** సర్పంచుల స్థానంలో గ్రామ పంచాయతీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ,శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ( సీతక్క )కోరారు.శనివారం ఆమె పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ములుగు జిల్లా నుండి హాజరయ్యారు.ఇకపై గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని, ముఖ్యంగా రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక అధికారులు పని విషయంలో ఎక్కడ తగ్గొద్దన్నారు.

2లో...

# గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలి

## టెలికాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**ప్రభాతవార్త,సూర్యాపేట :** గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణ, వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

2లో...



# ఈ ప్రభుత్వమైనా గుర్తించేనా..?

మొదటి పేజీ తరువాయి

ఇట్టి జివో 81 వల్ల 55 సంవత్సరాల వయస్సు పైబడి 61 లోపు ఉన్న విఆర్ఎలకు నష్టం జరుగుతుంది అని రోడ్డు ఎక్కి నిరసన తెలిపిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు బలవంతంగా ఇతర శాఖలో సర్దుబాటు చేసింది. విఆర్ఎ వ్యవస్థ రద్దు సమయంలో, కొత్త రెవెన్యూ చట్టం అమలు చేసే సమయంలో అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు పేస్కేల్ ఇస్తానని, 55 సంవత్సరాల వయస్సుపైబడిన విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం కల్పిస్తాం అని గత కొన్ని తరాలుగా వారు గ్రామంలో చేస్తున్న సేవకు గుర్తుగా వృద్దులుగా ఉన్న వారి స్థానంలో వారసులకు అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు. విఆర్ఎ జెఎసి నాయకులు మాట నమ్మి మూడు డిమాండ్స్ 1. విఆర్ఎలందరికీ పేస్కేల్ 2. అర్హత ఉన్నవారికి ప్రమోషన్, 3. 55 సంవత్సరాలపై బడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు పెట్టుకొని సమ్మెకు వెళ్లి మూడు నెలల సమ్మె చేస్తే జివో 81 ద్వారా 18 వేల మందికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది. 2500 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 55 సంవత్సరాలుపైబడి 61 లోపు ఉన్న విఆర్ఎలు కొందరు హైకోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం జివో 81 తయారు చేసేటప్పుడు సరియైన ఆలోచన చేయలేదు అని హైకోర్టు అభిప్రాయపడి మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. 61 సంవత్సరాలుపై బడిన వారి వారసులకు ఇచ్చిన విధంగా 55 సంవత్సరాలుపైబడిన వారసులకు కూడా అవకాశం కల్పించాలని కోర్టు చెప్పిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు బలవంతంగా ఇతర శాఖలలో సర్దుబాటు చేసింది. గత ప్రభుత్వం 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల విఆర్ఎలకు అన్యాయం చేసిన ఇచ్చిన మాట తప్పిన కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో న్యాయం జరుగుతుంది అనే నమ్మకంతో ఉన్నాం. గత ప్రభుత్వం చేసిన పొరపాటును కొత్త ప్రభుత్వం సరిచేయాలి అని ప్రభుత్వ పెద్దలకు వినతిపత్రం ఇస్తున్నాం కచ్చితంగా న్యాయం చేస్తా అని ప్రభుత్వం చెప్పుతుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో జివో 81 వల్ల ఇతర శాఖలో సర్దుబాటు అయిన 55 నుండి 61 సంవత్సరాల విఆర్ఎలు ఇప్పటికే జనవరి 01, 2024 నాటికి 350 మంది ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పదవి విరమణ పొంది రోడ్డున పడ్డారు. మరికొద్ది మంది అతి త్వరలో పదవి విరమణ పొందడానికి సిద్దంగా ఉన్నారు. 55 సంవత్సరాలు నుండి 61 సంవత్సరాలు వయస్సు గల విఆర్ఎలకు మెడికల్ ఇన్వాలిడేషన్ కూడా వర్తించకుండ పోయింది. ఇన్ని సంవత్సరాలుగా చేసిన సేవకు గత ప్రభుత్వం ప్రతి ఫలం లేకుండా చేసింది. 55 సంవత్సరాలుపైబడి 61 లోపు ఉన్న 2500 మంది దళిత కుటుంబాలకు న్యాయం చేయడానికి టిఆర్ఇఎస్ఎ ముందు అడుగు వేసింది. టిఆర్ఎస్ఇఎ ద్వారా మాకు న్యాయం జరుగుతుందని 2500 కుటుంబాలు నమ్మకంతో ఉన్నారు. ఇతర శాఖలో జాయిన్ అయిన 55 సంవత్సరాలు 61 సంవత్సరాలు విఆర్ఎలు ఎంప్లాయి ఐడి తీసుకోవడానికి సానుకూలంగా లేరు పదవి విరమణ పొందడానికి అతి తక్కువ వయస్సు ఉండడం వలన ఉన్న జీవన ఆధారం కొలిపోతున్నాం అనే బాధతో ఐడిలు తీసుకోవడానికి సిద్దంగా లేరు. మా ఆరోగ్య పరిస్థితి సరిగా ఉండకపోవడం మాకు చదువు రాక పోవడం మా స్థానంలో మా వారసులు పనిచేస్తూ మా ఉద్యోగం వారికి వస్తుంది అనే ఆశతో ఉన్నారు. కానీ వారు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. అతి తక్కువ సమయంలో పదవి విరమణ పొందడం వలన ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా విరమణ పొందుతూ జీవన ఉపాధి కోల్పోతున్నాం అని 2500 కుటుంబాలు మనోవేదనకు గురి అవుతున్నారు. అందరూ దళితులే కావడం వలన ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన బయటికి రాలేకపోతున్నారు. తాతల, తండ్రుల వారి నుండి మస్కుర్లుగా, సేత్ సింది, సుంకరులుగా, విఆర్ఎలుగా సేవ చేసిన మా స్థానంలో మా వారసులకు ఉద్యోగం కల్పిస్తూ మా కుటుంబాలకు నూతన ప్రభుత్వం న్యాయం చేస్తుంది ఏమో అని ఎదురు చూస్తున్నామని విఆర్ఎల ఆవేదన వీరి ఆవేదన ప్రభుత్వం ఎలా నెరవేరుస్తుందో వేచి చూడాలి.

# ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి



మొదటి పేజీ తరువాయి

ఈనెల 7నుండి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ డ్రైవ్‌లో గ్రామంలో శానిటేషన్‌తో పాటు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, ఉపాధి హామీ తదితర కార్యక్రమాల పరిశీలన, సమస్యలతోపాటు, 15న గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. అలాగే మహిళా సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి ఆదాయం వచ్చే మార్గాలను గుర్తించి వారు అభివృద్ధి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో బాగా పనిచేసిన వారిని గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా సన్మానించాలన్నారు. గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులను వేగవంతం చేయాలన్నారు.

గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. హైదరాబాద్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అధికారులకు వెంటనే ఒకరోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేక అధికారులందరూ గ్రామపంచాయతీ చట్టాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్ ఉన్నది లేనిది సర్వే చేసి తెలుసుకోవాలని, జిల్లా కలెక్టర్ సైతం గ్రామాలను సందర్శించినప్పుడు పారిశుధ్యం, తాగునీటిపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాలలో నర్సరీలతో పాటు, సెగ్రిగేషన్ షెడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సరిగా నిర్వహిస్తున్నది లేనిది చూసుకోవాలని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామంలో వీటన్నిటిపై సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులతో పాటు, పనిచేసే చోట సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ డ్రైవ్ ను చేపట్టాలని, వేసవిలో తాగునీటికి ఎక్కడ ఇబ్బంది కలగకుండా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రానున్న రెండు, మూడు నెలలు గ్రామపంచాయతీలపైనే ఎక్కువ దృష్టి సారించాలని, తాగునీటి వనరులన్నీ క్లోరిషన్ చేయాలని తెలిపారు. ఎక్కడైనా పైప్ లైన్లకు చిన్న చిన్న రిపేర్లు ఉంటే చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటి ద్వారా చెత్త సేకరణతో పాటు, ప్రతి గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీగా చేసే విషయంపై చర్యలు తీసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రత్యేకత పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈనెల 7 నుండి 15వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాళిందిని, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ .ఎస్.ఈ. తిరుపతయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. ప్రారంభ రోజున గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలని, తదుపరి కార్యాచరణ మేరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10కోట్లు మంజూరు చేసిందని, అట్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని చెప్పారు. అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాల్లో విద్యాభ్యాసం అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే యూనిఫామ్ బట్టలను మహిళా సంఘాల ద్వారా కుట్టించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్. ప్రియాంక, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య, డీఎల్‌పీఓలు, మీషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఆకస్మిక తనిఖీలో డిఈఓ బిక్షపతి





**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి బి. బిక్షపతి సూచించారు. శనివారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ మునకుంట్ల, జడ్పీహెచ్ఎస్ ఈదులూరు పాఠశాలలను డిఈఓ బి. బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతోపాఠాలు చదివించి, వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో పదవతరగతి సిలబస్‌ను పూర్తిచేయడంపట్ల సంతోషం వ్యక్తంచేశారు. అదేవిధంగా అన్నిహైస్కూళ్లలో ఉదయం, సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, రివిజన్ సమయంలో విద్యార్థులలో ఏ సబ్జెక్టులలోనైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేయాలన్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి తక్కువ మార్కులు వచ్చినవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 10జిపిఎ సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఎస్ఎంసి కమిటీల ద్వారా ఆయా గ్రామాల్లోని ప్రజల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల జిహెచ్ఎంలు ప్రవీణ్‌కుమార్, వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**కట్టంగూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. మండలంలోని దుగినవెల్లి ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులకు బోదన, అభ్యసన, నాయకత్వ లక్షణాలు, భావ ప్రకటన నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థినిలు ఝాన్సీ, వర్షిణి, ఇందు, శ్రావణి తదితరులు మాట్లాడుతూ బోధన అన్నివృత్తుల కన్నా అత్యున్నతమైన దని పేర్కొన్నారు. ఈ ఒక్కరోజులో మేము గమనించింది ఒక ఉపాధ్యాయుడు తనకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా బోదించుటకు ఎంత శ్రమ పడతారో, ఎన్ని ప్రణాళికలు తయారు చేస్తారో అర్థమయ్యిందన్నారు. విద్యార్థులతో మెలగడం, విషయ పరిజ్ఞానం మీద పూర్తి పట్టు సాధించడం, విద్యార్థులు అడుగబోయే ప్రశ్నలను నివృత్తి చేసుకొనుటకు ముందే ఆలోచించడం దానికి తగ్గట్టుగా రూపకల్పన చేయడం నేర్చుకున్నామన్నారు. ఉపాధ్యాయుల త్యాగం చాలా పవిత్రమైనదని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులకు, మమ్మల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయులనీదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిట్టపల్లి మురళయ్య, లలిత జ్యోతి, శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, లీలావతి, రామ్మోహన్, నర్సయ్య, కిరణ్‌కుమార్, సైదులు, విద్యార్థి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూఢ నమ్మకాలు వీడనాడాలిః ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 3:*

నేడు సమాజంలో సైన్స్ ద్వారా ఎన్నో అద్భుతాలు సష్టిస్తున్నామని అలాంటి తరుణంలో ప్రజలు మూఢ నమ్మకాలను వీడనాడాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం హాలియా టైం పాఠశాలలో జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు బహుమతి ప్రధానోత్స వంలో పాల్గొని మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానం ద్వారా మన దేశంలో శాస్త్రవేత్తలు అద్భుతాలు సృష్టిస్తున్నట్లు ప్రశంసించారు. విద్యార్థులు కూడా తమ సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ దోహద పడు తుందన్నారు. అనంతరం విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చెకుముకి జిల్లా స్థాయి టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపి మూడు విభాగాల్లో మూడు పాఠశాలలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా యన్నారు. జనగాం జిల్లా కేంద్రంలో ఈనెల 9 నుంచి 11 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాల్లో ఈపాఠశాలలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలల విభాగంలో నల్లగొండలోని అరవింద్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియం నుంచి వేములపల్లిమండలం అమనగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, తెలుగుమీడియం



విభాగంలో మిర్యాలగూడ బలకవాడ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ భగవానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నూరి వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విద్యా సాగర్‌రెడ్డి, అమరయ్య, మహిళా నాయకురాలు విమల, వంగూరి శ్రీనివాస్, టైం పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టైం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 3:*



హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ రకాలైన భారతీయ సంప్రదాయాన్ని తెలిపే విధంగా అనేక రకాల వంటకాలు తయారు చేసి పలువురిని అలరించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచి క్రయ విక్రయాలు తెలియాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-ఫిబ్రవరి 6 వరకు అవకాశం**

**-ఎంపీపీ భవాని పవన్ కుమార్**

*చింతపల్లి ప్రభాతవార్త:*

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసు కోవాలని చింతపల్లి మండల ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట భద్రుల శాసన మండలి ఓటరు జాబితాను కొత్తగా రూపొందించు న్నారని, గత ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందినవారు అర్హులని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు స్థానికులై ఉంటే దరఖాస్తులను ఆర్డీఓ లేదా తహసిల్దార్ కార్యాలయంల్లో స్వయంగా లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 6 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. మండలంలో శని, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నందున



బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని వారు పట్టభద్రులకు సూచించారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రులు ఓటు నమోదు చేసుకొని ప్రజా స్వామ్యాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు.

# జాతీయస్థాయిలో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*




జనవరి 28 నుండి 31 వరకు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో కార్గొన్ జిల్లాలో మొత్తం 28 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయస్థాయి జూనియర్ నెట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు మూడవ స్థానం దక్కించుకుంది. ఈ తెలంగాణ బాలికల విభాగంలో సెయింట్ జోసఫ్ హై స్కూల్ విద్యార్థినిలు బి.కీర్తన, ఎస్.కె. రిజ్వానా, బి.మహేశ్వరి ఉండడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ, సూపీరియర్ సిస్టర్ బాల త్రేజా, సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు హనుమకుమార్, శివకుమార్, జానకి, పాఠశాల పిఈటి కిరణ్‌కుమార్‌లు అభినందించారు.

# ఘనంగా మండలి చైర్మన్ గుత్తా జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని ఆయన స్వగ్రామమైన ఉరుమడ్లలో శుక్రవారం రాత్రి తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గుత్తా తనయుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి హాజరై అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసికేకు కట్ చేసి పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చి వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. లాంగ్ లీవ్ లాంగ్ లీవ్ మండల చైర్మన్ గుత్తా అంటూ సుఖేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు అమిత్‌రెడ్డికి పలువురు శాలువాలు కప్పి గజమాలతో సన్మానించారు. ఈయన నిండు నూరేళ్ళు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు భగవంతుని



ఆశీస్సులు ఉండాలని పలువురు కోరుకున్నారు. అనంతరం గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, స్వయంగా వడ్డించారు. దీంతో గుత్తా నివాసం వద్ద సందడి నెలకొంది. అంతకుముందు నిర్వహించిన మహిళల కోలాట ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్దుడు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పోలగోని స్వామి గౌడ్, మర్రి అబ్బయ్య నాయకులు రూపని యాదయ్య, జన్నపాల శ్రీను, పాకాల దినేష్, జన్నపాల గోపాల్, ఉయ్యాల నరేష్ రూపని లక్ష్మయ్య, నర్సింహ్మా, సైదులు, ఉయ్యాల నవీన్, బెలిజ దిలీప్, వెంకన్న, మహేష్, ఎల్లయ్య, నవీన్, నరేష్, బోయ స్వామి, యాదయ్య, పాలకూరి అనంతయ్య, పాండు మల్లేష్, సాయి, మహేష్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషన్ పక్వాడ కార్యక్రమం



**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం నాడు ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని సూపర్వైజర్ గౌస్య భేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవాల్సి న పోషకాహార వివరాలను, మరియు పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగాన్వాడీ టీచర్ జి.శారదా దేవి, అంగన్వాడీ ఆయా సుజాత, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ధనుంజయకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ దూదిపాల

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి సర్కిల్ నూతన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ధనుంజయను ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, నేనావత్ శ్రీను, రమావత్ రమేష్, చేపూరి కార్తీక్, పెద్దిశెట్టి మహేందర్, రమావత్ సేవానాయక్ తదితరులు ఉన్నారు.



# విద్య, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

ఈ నెల 11, 12న ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర ద్వితీయ విద్య, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం అన్నారు. శనివారం తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో విద్య, వైజ్ఞానిక మహాసభలకు సంబ ంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు జె. రామారావు పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని, సమాజంలో అంతరాలు లేని సమాన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తదితరులు హాజరవుతున్నారన్నారు. విద్య మేధావులతో ప్రసంగాలు ఉంటాయన్నారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యావంతులు సభలకు తరలివచ్చి




విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, లక్ష్మీనర్సయ్య, ఖాసిం, ధనమూర్తి, నాగేశ్వరరావు, రామాంజలిదేవి, వెంకటరమణ, రజియాబేగం తదితరులు పాల్గొన్నారు.




## సీవోఈ సెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నేడు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(సీవోఈ సెట్) నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిగావించినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 500 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరవుతున్నట్లు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. ఓఎంఆర్ పద్ధతిలో కామన్ ఎం ట్రెన్స్ టెస్ట్ జరుగుతుందన్నారు. విద్యార్థు లకు ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించా మన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## సమ్మె విజయవంతం చేయాలి

-సమ్మె నోటీస్ ఇచ్చిన కార్మిక సంఘాల నాయకులు...

**మునగాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16 న జరగబోయే సార్వత్రిక సమ్మె భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సి ఐ టి యు మునగాల మండలం కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయం కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సోపంగు జానయ్య కోరారు. ఈ మేరకు శనివారం మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్ కుమార్ గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మె నోటీస్ అందించి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నరేంద్ర మోడి సర్కార్ అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కర్త చేస్తూ దేశాన్ని పెట్టుబడుదారులైన అంబాని, అందాని వారికి తాకట్టు పెడుతున్నారని అన్నారు. దేశంలో రామమందిరం పేరుతో ప్రజల్ని ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ ఎన్నికలలో లబ్ది పొందాలని ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఫ్రాబ్రవరి 16 న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మోడి సర్కార్ చేపట్టిన సంస్క రణలు ప్రజలపై, కార్మికులపై, రైతులపై మోయలేని భారాలు పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాపోలు సూర్యనారాయణ, రైతు సంఘం మునగాల మండలం కమిటీ సభ్యులు రావుల పెంట రమేష్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధన విజయలక్ష్మి, అసోసియేషన్ నాయకులు దున్నా వెంకటేశ్వర్లు, నెహ్రూ, రాంబాబు, ఉపేందర్, నాగజాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దున్నా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉపాధ్యా యులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, రవికృష్ణ, రజిని, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**అనంతగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అనంతగిరి మండలం గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాస రావు అన్నారు. శనివారం పాఠశాలలోని విద్యార్థులకు స్వపరి పాలన దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం లో ధరించిన పాత్రలు నిజ జీవితంలో సార్థకం చేసు కోవా లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల అధికారులు పాత్రల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ జ్యోతి, అశోక్ రెడ్డి, ఉపేందర్, బాలాజీ, లక్ష్మీ, నరసయ్య, విజయ్, జానకి రాములు, వెంకట రత్నం, రంగారావు, మెటికల నాగేశ్వరరావు, రజిని పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న రెడ్ కలర్ డ్రెస్‌లు

**నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన రెడ్ కలర్‌డే వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ రంగులపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్ కలర్ ఉపయోగించే సందర్భం, ట్రాఫిక్‌లో రెడ్ కలర్ దేనిని సూచిస్తుందో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**నడిగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

2024-25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పూర్తిగా ఎన్నికల బడ్జెట్ అని, ఈ బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కరివిరాల సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కేసగాని భద్రయ్య అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందే విధంగా ఉందన్నారు. నిరుద్యోగ, ఉపాధి కల్పన, ప్రజలకు ఆదాయ మార్గాలు విద్య, వైద్యానికి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం అన్యాయమన్నారు. గ్రామీణ మౌళిక సదుపాయాల కల్పన ఊసే లేకపోవడం అన్యాయమన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

**అనంతగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోషల్ స్టడీస్ ఫోరంలో ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో అనంతగిరి మండలం గొండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రమ్యశ్రీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు ఆ పాఠశాల సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయురాలు కె.నాగజ్యోతి పేర్కొన్నారు. ఈసందర్భగా విజేతను ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపేందర్, బాలాజీ, లక్ష్మీనర్సయ్య, విజయ్, జానకిరాములు, వెంకటరత ్నం, రంగారావు, మెటికల నాగేశ్వర్‌రావు, రజిని తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో,బేటి పడావో అవగాహన కార్యక్రమం

**పెన్‌పహాడ్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



నేటి సమాజంలో ఆడపిల్లల అక్రమ రవాణా,అత్యాచారలను నియంత్రించ డానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎం.చైతన్య, సఖీం టీమ్ సుజాత,హర్షిని అన్నారు. శనివారం స్థానిక మోడల్ స్కూల్, కళాశాలలోని విద్యార్థులకు బేటి బచావో,బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, బాలికలు, మహిళలు, యువతులను మాయమాటలతో మోసం చేస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, వాటిపట్ల జాగ్రత్తవహించాలన్నారు. లింగవివక్షతను రూపుమాపి పురుషులతో సమానంగా ఆడపిల్లను ఎదగనివ్వాలని,బాల్య వివాహాలను నియంత్రించాలని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.ప్రమీల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి

– పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

– ఈదునూరి ప్రేమ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని విద్యార్థి నాయకుడు ఈదునూరి ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్‌పై ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న ఊసే లేదని, విద్యార్థి లోకాన్ని పూర్తిగా విస్మరించిందని, ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ పూర్తి కావస్తుందని, విద్యార్థుల యొక్క సర్టిఫికేట్స్ యాజమాన్యాలు దగ్గర పెట్టుకొని విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే స్కాలర్ షిప్స్, రియంబర్స్‌మెంట్ విడుదలపై ఆలోచించాలని రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించిన ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకే వచ్చే విధంగా చట్టం చేయాలని, తద్వారా ప్రభుత్వ విద్యా రంగం మార్పు వస్తుందని విద్యార్థి నాయకుడు ఈదునూరి ప్రేమ్ అన్నారు.

# మహిళల భద్రతే పోలీసుల కర్తవ్యం

– స్కూల్, కాలేజీ సమయాలలో మఫ్టీలో ప్రత్యేక పోలీసుల నిఘా

– సిఐ ఆర్.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసిపి ఐపిఎస్ చేతన ఆదేశాల మేరకు శనివారం ట్రినిటి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, షీ టీంల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం బయో మెట్రిక్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల వివరించి, విద్యార్థులను జాగృతి పరిచారు. అదేవిధంగా ఎవరైనా రైల్వే స్టేషన్‌లో గానీ, బస్ స్టేషన్‌లో గానీ పోకిరీలు వేధించే ప్రయత్నం చేస్తే వెంటనే పోలీస్ స్టేషన్, షీటీంకు ఫోన్ చేయాలని, విద్యార్థులకు సంబంధిత అధికారుల ఫోన్ నెంబర్లు, పెద్దపల్లి షీటీంను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎవరైతే ఫోన్ చేస్తారో వారి వివరాలు గోప్యంగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ వెంట ఎస్ఐ బి.మల్లేష్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ బ్యాగ్‌లు వాడకం ఆరోగ్యానికి హానికరం

మండల తహాసీల్దార్ రమేష్

*గంగాధర,ప్రభాతవార్త.*



విషపూరిత రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టిక్ కు నిషేదించాలని ఆరోగ్య రిత్య శ్రేయస్కరం కాదని మండల తహాసీల్దార్ గట్ల రమేష్ బాబు అన్నారు. గంగాధరం మండలం మధురానగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని పలు దుకాణాల వద్ద శుక్రవారం కరపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి మహోత్ర కలిసి ఆవిస్కరించి పంపిణి చేయించారు. గ్రామంలోని పలు వ్యాపారస్తులకు ప్లాస్టిక్ వాడకంనిషేదంపై అవగాహన కల్పించారు. వాటి ద్వారా కలిగే అనర్థాల గురించి చర్చించారు. ప్రజలు ప్లాస్టిక్ ను వాడడం వల్ల తీవ్ర ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాటిద్వారా,గాలి,నీరు,మట్టి కలుషితం అవు తుందని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక అధికారులలో బాగంగా మధురానగర్ ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు.

# క్రిసెంట్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

మండలంలోని ఇప్పలపల్లి,పెగడపల్లి గ్రామాలలో గల క్రిసెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులచే రెడ్డి ఫంక్షన్ హాల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు.దాదాపుగా 150 రకాల వంటకాలు స్వయంగా తయారు చేసి అబ్బురపరిచారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల అధిక సంఖ్యలో హాజరై తమ పిల్లల దగ్గర డబ్బులు చెల్లించి తినడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారన్నారు.అలాగే క్రిసెంట్ స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులకు రకరకాల ఆటలు,పాటలు, గేమ్స్, టూరిజం, అలాగే వంటకాలు ఎలా తయారు చేయాలో నేర్పుతున్నారని విద్యార్థుల యొక్క, తల్లిదండ్రులు క్రిసెంట్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రిసెంట్ అధినేత సయ్యద్ వహజాతుల్లా ఆయాజ్ హాజరై తను మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాల నైపుణ్యాలతో అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ మర్రి సంగీత మహేందర్,పెగడపల్లి మాజీ



సర్పంచి ఆరెల్లి సుజాత రమేష్,కాల్వశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,సొసైటీ వైస్ చైర్మన్ కామెడీ సంధ్యా వెంకటరెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సదానందం, సొసైటీ డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపలి ఎలైట్ ఆధ్వర్యంలో కరీంనగర్ దీప్తి స్కిన్ ఆసుపత్రి డాక్టర్ సిహెచ్.దీప్తి ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్ సహకారంతో హనుమంతునిపేట గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ సిహెచ్.దీప్తి ప్రసాద్ స్కిన్ స్పెషలిస్ట్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. ఇదే శిబిరంలో డాక్టర్ రాజశేఖర్ పిల్లల స్పెషలిస్ట్ పిల్లలందరికీ ఉచితంగా పరీక్షలతోపాటు అవసరమైన మందులు అందించారు. మొత్తం 150 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సి అశోక్ కుమార్, జెడ్‌సి సంపత్ రావు, ప్రెసిడెంట్ బిక్షపతిలు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులకు కృతజ్ఞతలటు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ అతిఫ్, కంకటి శ్రీనివాస్, మేడగోని శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథం, చంద్రకళ, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ ఇవ్వాలి

-- జిల్లా ఉపాధ్యక్షులు సాంబమూర్తి

ఓదెల, ప్రభాత వార్త:



ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ ఇవ్వాలని జిల్లా ఉపాధ్యక్షులు సాంబ మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్థులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య ఓబిసి సర్టిఫికేట్ ఆరె కులస్థులకు ఓబిసి సర్టిఫికేట్ లేకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు రాక అవకాశం కోల్పోతున్నామని, ఓబిసి సర్టిఫికేట్ సమస్య కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉందని, దాని సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని, పెద్దపల్లి జిల్లా నుండి తరలివెళ్ళామని ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ఓబిసి సర్టిఫికేట్ ఇప్పించడానికి కృషి చేస్తారన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యాశాఖ అధికారులతో సమీక్షా

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సి న మౌళిక సదుపాయాల కల్పన, మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని, కోరుట్ల నియోజకవర్గంలో విద్యారంగానికి పెద్దపీట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు లిస్టు అవకతవకలు సరి చేయాలి

– బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని అనేక గ్రామాల్లో ఓటర్ లిస్టులు తప్పుల తడకలుగా ఉన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఓటర్ జాబితాలు వాస్తవానికి ప్రతిబింబంలా ఉండేలా చూడాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్ల క్రింద చనిపోయిన వారి పేర్లు ఓటర్ లిస్టులో అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. బిఎల్ఒలు క్షేత్ర స్థాయిలో పర్యటించి సరిచేయాలని అన్నారు. వేరే గ్రామంలో నివాసం ఉంటూ అక్కడ ఓటర్‌గా నమోదు చేయించుకున్న వారి పేర్లు వివాహం ద్వారా ఇతర గ్రామాలకు వలస వేళ్లి అక్కడ ఓటర్‌గా నమోదైన వారి పేర్లు కూడా ఓటర్ లిస్టులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టుగౌడ్, ఒబిసి మోర్చా అద్యక్షులు పెద్ది వీరేశం, సింగసాని రవి, మేకల రాములు, దుర్మట్ల గంగరాజు, గుండే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఈటీఏ క్యాలేండర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్, టీచర్స్ అసోసియేషన్ కోరుట్ల 2024క్యాలేండర్, డైరీలను స్థానిక ఎమె ్మల్యే కార్యాలయంలో ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, యూనియన్ అధ్యక్షుడు మేడి కిషన్, నాయకులు కాంతారావు, బొడ్డు ఆంజనేయులు, రుద్ర మాణిక్యం, గడ్డం ప్రసాద్, సత్యనారాయణమూర్తి, నైమొద్దీన్, శ్రీనివాస్, శంకర్, వాజిద్, రవీందర్, వెంకటేశ్వర్లు, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మర్రిగూడ,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అదేవిధంగా ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషించి విద్యార్థులు అలరించారు. ప్రిన్సిపాల్‌గా పల్లె శ్రియాన్స్, కలెక్టర్‌గా సురిగి యశ్వస్విని, ఎమ్మెల్యేగా మామిడి అరుణ్, డిఈవోగా అన్నెపాక నందిని, ఎంఈవోగా సిద్ధార్థ, కరస్పాండెంట్‌గా తబేష్,వైస్ ప్రిన్సిపాల్‌గా నందిత్‌చారి ఒక్కరోజు బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పందుల యాదయ్యగౌడ్, ప్రిన్సిపాల్ అయితగోని పాండు, ఉపాధ్యాయులు జాజాల రామకృష్ణ, యాదయ్య, స్వాతి, వసంత,గోదాదేవి, హేమలత, సుహాసిని పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## విద్యాభివృద్ధికి ఆర్ఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం

చండూరు రూరల్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:



విద్యాభివృద్ధికి ఆర్ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం అన్నారు.శనివారం చండూరు మండలంలోని బంగారిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యం లో పదవ తరగతి విద్యార్థులకు గణితం,సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను,అందులో చదివే విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేసేవిధంగా విద్యార్థులకు చేయూత నివ్వడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జానపదకవి, గాయకులు కస్తాల వెంకన్న,ఉపాధ్యాయులు టి.వెంకన్న కైరొద్దిన్, నరేష్, ఎలిజబెత్, చెల్లం శివ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు గ్రామాలలో పని చేయాలి

...ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి

మర్రిగూడ,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల సర్పంచుల పదవీ విరమణ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రత్యేక అధికారులను నియమించినందువల్ల ప్రజలు. ఎంపిటిసిలతో సమన్వయంతో పని చేయాలని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షత జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు,చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లి కృషి చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకునే బాధ్యతయుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ముఖ్య అతిథిగా జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రావు, సూపరిండెంట్ యాకోబు, ఆయా గ్రామాల సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయాలి



...సిఐటియు

మర్రిగూడ,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సమ్మె నోటీసును స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో టైపిస్టు రజితకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వట్టిపల్లి హనుమంతు, మాదుగుల శీను,ఊరుపక్క భిక్షమయ్య, సిల్వేరు వెంకటయ్య సిఐటియు నాయకులు గడగోటి వెంకటేష్,రైతు సంఘం నాయకులు కొట్టం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనాదినోత్సవం

నాంపల్లి,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు తమ పాత్రలను దిగ్విజయంగా పోషించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సంజీవరావు తెలిపారు. ప్రధానోపాధ్యాయునిగా రమావత్ నితిన్,ముఖ్యమంత్రిగా గాదెపాక మేఘన, కలెక్టర్‌గా నందిని, డిజిపిగా రంజిత్‌రెడ్డి,విద్యాశాఖ మంత్రిగా సిరి వెన్నెల, జిల్లా విద్యాధికారిగా యమున, ఎస్పీగా సాయికుమార్,జెడ్పీ చైర్మన్‌గా నిరోష, ఆర్జేడిగా శృతి, విద్యాశాఖ కార్యదర్శిగా భగవతి, ఇతర అధి కారులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాత్రలు పోషించారు.ఈ సందర్భం గా ప్రతిభ కనబరిచినవారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సర్పంచులకు అధికారుల ఆత్మీయ సన్మానం

మర్రిగూడ,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లోని పదవీ విరమణ పొందిన సర్పంచులకు జడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్రిగూడ చౌరస్తాలోని ఎల్ఎంజి బంకెట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో మండల సంబందిత అధికారులు,శాలువాలు,పూలదండలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆయా గ్రామాల ప్రజలకు సేవలందించినందుకు సర్పంచ్‌ను కృతజ్ఞతాభావంతో కొనియాడారు.మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ కె.రంగారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రావు తాజా మాజీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు,ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలి

....జెడ్పీటిసి ఎవి రెడ్డి

నాంపల్లి,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:




పదవతరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి 10/10 సాధించాలని నాంపల్లి జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.శనివారం నాంపల్లి మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాటాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించా లని కోరారు. మంచి ఉత్తీర్ణత సాధించి విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విజయశ్రీ, తావురియా, గెల్వాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

..సిఐటియు

ఆత్మకూర్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్నవారిని కార్మికులుగా గుర్తించాలని, పురుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న జరిగే సమ్మెలో కార్మికులు పాల్గొనాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.శనివారం ఆత్మకూరు మండలం నెమ్మికల్ గ్రామంలో హైస్కూల్‌లో సమ్మె నోటీసు ఇచ్చిన సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దాదాపు 20సంవత్సరాలుగా పని చేస్తున్న వీరికి ఎలాంటి ఆరోగ్య,ఆర్థిక భద్రతలేదన్నారు. కోడిగుడ్లు,గ్యాస్ ధరలు పెరుగుతున్న ప్రకారం మధ్యాహ్న భోజన పథకం నిర్వహించినవారికి చెల్లించడం లేదన్నారు. వారికి కనీస వేతనాలు లేవన్నారు. పిల్లకు భోజనాలకు పెట్టుబడులు పెట్టి బకాయిలకోసం ప్రభుత్వాల చుట్టూ తిరగాల్సి పరిస్థితులు రావడం ధారుమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధాలపై కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యాతాకుల వెంకనన, మండలి వీరన్న, మారపాక ముత్తయ్య కోడూరి మల్లయ్య, జలగం భిక్షం,తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు గుత్తా అమిత్‌రెడ్డి పరామర్శ

చిట్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పాల ఊషయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బిఆర్ఎస్ నాయకులు పాల బిక్షం యాక్సిడెంట్‌లో కాలు క్రిందిభాగం తీసివేయడం జరిగింది. ఇరువురి కుటుంబాలను పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి కుటుంబాలను శనివారం పరామర్శించి పాల ఊషయ్య కుటుంబానికి రూ. 20వేలు, పాల బిక్షం కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు,



పోలేపల్లి సత్యనారాయణ, పాల సూరయ్య, వేలుపల్లి సందీప్, కుక్కల బిక్షం, చిన్నపాకనాగరాజు, నిస్సర్, గౌస్, నర్సింహ్మా, చిలకముక్కు రవి తదితరులు ఉన్నారు.




# కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఇటీవలి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రధాన ప్రతిపక్ష నేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం హైద్రాబాదులోని గాంధీనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# కల్లు గీతా కార్మికులను ఆదుకోవాలి

చిట్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:



కల్లుగీతా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనుగుళ్ళ అచ్చాలు డిమాండ్ చేశారు. చిట్యాలలోని స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో శనివారం నాడు జరిగిన కల్లుగీత కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కల్లుగీతా కార్మికునికి మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేయాలని సేఫ్టీ మొకులు అందివ్వాలని డిమాండ్ చేశారు. కలుగీతా కార్మికులకు ఇచ్చిన ప్రభుత్వ భూముల్లో తాటి ఈత చెట్ల వనాలుపెంచాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు గునగంటి క్రిష్ణయ్య, నకిరేకంటి రాములు, ఊడుగు సత్తయ్య జి. బిక్షపతి, పామనుగుళ్ళ వెంకన్న, మాదగోని దేవయ్య, ముద్దగోని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదల ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు ఇవ్వాలి: బొజ్జ చిన్నవెంకులు

కేతేపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణా నికి రూ. 10లక్షల ఇవ్వాలని మరియు సుమారు 20 సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు సంసారం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి అర్హులైన పేదలందరికి



ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, మండల నాయకులు వంగూరు వెంకన్న సైదులు, సాదయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన పాల ఆంజనేయులు, పాల ఉషయ్య 10వ వార్డుకు చెందిన గండమల్ల శ్రీనుల చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సహాయాలను అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కోనేటి సిలువేరు శేఖర్, జిట్ట చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, బొబ్బిలి రామ్‌రెడ్డి, దేశపాక రాజేష్, కుక్కల మోహన్, పోకల యేసు, గంట శ్రీనివాస్‌రెడ్డి, మెట్టు మనోహర్, దాసరి వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# నూతన బాధ్యులను సన్మానం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మహాత్మాగాంధి యునివర్సిటీలో ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్‌గా ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ గా ఆచార్య వసంత, సిఓఈ డీన్‌గా డా॥జి.ఉపేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అధ్యాపకులను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కె.అరుణ ప్రియ, డా॥కే.ప్రేమ్‌సాగర్, పందరయ్య, సైదులు, నరసింహ, డా॥మాధురి, రూప, తిరుమల, డా॥శంకరాచారి, సత్తిరెడ్డి, మధుసూధన్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో 7వ వార్డు ఇందిరానగర్‌లోని పాల ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ శ్రీనివాస్, జంపాల వెంకన్న, పాల శివ, గంగారపు గణేష్, పాల యాదయ్య, చిత్రగంటి యాదయ్య, తదితరులు ఉన్నారు.



# ఈ నెల 12న హుండీ లెక్కింపు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గట్టు పై స్వామి వారి ఆలయ హుండీలు మరియు గట్టు క్రింద అమ్మవారి ఆలయ హుండీలను ఈ నెల 12న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు

చిట్యాల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:



వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం నాడు రైతు సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను వారు దగ్ధం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పేదలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని ఇది పెట్టుబడిదారులకు ఉపయోగపడే బడ్జెట్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, జొర్రిగల శ్రీనివాసులు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, గునగంటి క్రిష్ణయ్య, జిట్ట స్వామి, ఊడుగు సత్తయ్య, పిచ్చయ్య, తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో పాలవరం

అనంతగిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



అనంతగిరి మండలం పరిధిలోని పాలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సూర్యపేట జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్టులో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన పి.మణికుమార్ ప్రథమస్థానం, కె.భవాని ద్వితీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా విజేతలకు సోషల్ స్టడీస్ టీచర్స్ ఫురం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య నగదు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాలవరం సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఏ వీరారెడ్డి ఉపాధ్యాయులు కిరణ్ వెంకటేశ్వర్లు సైదులు వీరారెడ్డి పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంటుంది

**: డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి**

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*

నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంటుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని అన్ని పార్టీలకంటే అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని అన్నారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం సుభిక్షంగా అభివృద్ధిగా సమర్థమైనటువంటి పాలన అందిస్తూ సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాలు గెలుచుకొని కేంద్రంలో అధికారం చేజెక్కించుకుంటామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్యాన్నిముల్లై ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నల్లగొండ జిల్లా ప్రచార చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర



అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, సాదినేని శ్రీనివాస్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, దోనూరు వీరారెడ్డి, మొగులయ్, కంకనాల నివేదిత, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పోతేపాక సాంబయ్య, బిజెపి మీడియా ఇంచార్జిపెరిక మునికుమార్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, రమేష్, డాక్టర్ రవి నాయక్, జన మోని రాములు, ఎడ్ల రమేష్, చిన్న మౌని రాములు, జిల్లా ప్రజాధికారులు అన్ని నియోజకవర్గాల అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈనెల 10,11న నల్లగొండ జిల్లాలో నిర్వహించే

## రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యురాలు కుంచం కావ్య**

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*



ఈనెల 10,11న నల్లగొండ పట్టణంలోని బిసి సంక్షేమ బాలికల హాస్టల్ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యురాలు కుంచం కావ్య తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని బిసి సంక్షేమ బాలికల హాస్టల్‌లో రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యార్థినులకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బేటి బచావో బేటిపడావో అంటే మహిళలకు విద్యార్థులకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో స్త్రీలు బయట తిరగలేని పరిస్థితుల్లో ఎన్ని నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీలకు చుట్టాలుగా మారాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది ఈ కన్వెన్షన్ కు హాజరవుతారని తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో విద్యార్థిని ఎదుర్కొంటున్న సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక చట్టాలపైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించడం కోసం నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు నల్లగొండ పట్టణం వేదిక కానుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి బాలికల హాస్టల్ వార్డెన్ భాగ్య లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకాపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, ఖమ్మంపాటి సాయి, బాలకృష్ణ, సౌజన్య, కల్పన, రాధిక, అంజలి, స్వాతి, కావ్య, మాధవి, దేవి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచుల పదవికాలం పొడగించాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

*గుర్రంపోడ్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులకు పాత బకాయిలు పెండింగ్ ఉండడం వల్ల వారిని మరికొద్ది రోజులు అధికారంలో ఉండేలా పదవి పొడిగించాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక ఎకరానికి రైతుబంధు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఇస్తానన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోతుందని తెలిపారు. రైతుబంధు గురించి అడిగితే



చెప్పు తీసుకొని కొడతా అనడం చాలా బాధకరమైన విషయం అని బాధపడ్డారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మండల సీనియర్ నాయకులు కరి వెంకటయ్య, కోనూరు సైదిరెడ్డి, సయ్యద్‌బాబా, సోషల్ మీడియా అధ్యక్షులు మార్ల రమేష్, మండల యువజన ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య, మరియు మేకల నాగిరెడ్డి, బండారి రాములు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దుబ్బ రూప అశోక్ సుందర్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*

మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బరూప అశోక్ సుందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, నల్లగొండపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళా కాంగ్రెస్‌ను పటిష్టం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు.






# మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి**



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి 13 నుండి 14 సీట్లు ఖచ్చితంగా గెలుస్తుందన్నారు. భారతదేశ ప్రజలు మోడీ వైపే చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొంటూ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటి ఫుల్ డెలివరీ నిల్ అన్నట్టుగా ఉందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తేనే 6గ్యారెంటీలను అమలు అవుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం అనడం చూస్తే ఈ గ్యారెంటీ పథకాలు ఏమాత్రం అమలు కావు అనేది స్పష్టంగా అర్థమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగె హక్కు కూడా లేదని విమర్శించారు.


# రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి రంగాలను మెరుగుపర్చాలి : టి. వెంకటేశ్వర్లు

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి రంగాలను మెరగుపుర్చాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు తీర్పార్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్నికోరారు. శనివారం సిపిఐ కార్యలయం మద్దుంభవన్‌లో ఏఐవైఎఫ్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు నియామకాలు నీళ్ళ కోసం పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ 10 సంవత్స రాల పాలన ప్రజలను నిరాశకు గురిచేసిందని అన్నారు. కెసిఆర్ అనాలోచిత విధానాల కారణంగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య జటిలమైందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన వాగ్దానాల్లో జాబ్ క్యాలెండర్‌ను అమలుపరచాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బురద సురేష్, సహాయ కార్యదర్శి షరీప్ జిల్లా నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడితండ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరణ



**తుంగతుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** తుంగతుర్తి మండలం గుడితండ గ్రామపంచాయతీలోని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన, తుంగతుర్తి మండల విద్యాధికారి బోయిని లింగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చింత సురేష్‌లను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంసింగ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

సూర్యాపేట వార్త

# మోడల్ స్కూల్ విద్యనందించేందుకు మోడల్ స్కూల్స్ నిర్మాణం






వలిగొండ, ప్రభాతవార్త :: మోడల్ విద్యనందించేందుకే మోడల్ స్కూల్స్‌ల నిర్మాణం 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లోతుకుంటలోని మోడల్ స్కూల్ దశమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మోడల్ స్కూల్ కాలేజీ, హాస్టల్, వంట గదులను, క్లాత్ రూమ్స్‌ను మౌళిక వసతులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వమే విద్యా, వైద్యం, కోసం పాటుపడుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యా, వైద్యం కుంటుపడి పోయిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరిగి విద్య, వైద్యం కోసం పెద్ద పేటవేస్తున్నారని అన్నారు. ఈ మోడల్ స్కూల్ మెడల్ విద్యనభ్యసించి ఉన్నత పదవులు చేరుకున్నారని, అందుకు సంతోషంగా ఉందని అన్నారు. మోడల్ స్కూల్‌లో డయల్ డే స్కూల్ అందిస్తానని, మౌళిక వసతులు కల్పిస్తానని, మోడల్ స్కూల్‌కు రోడ్డు సౌకర్యం లోతుకుంట స్టేజీ నుండి స్కూల్ వరకు వలిగొండ ఎమ్మార్వో కార్యాలయం వెనుక నుండి స్కూల్ వరకు ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేయించి రాకపోకలు జరిగేలా చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్లేగ్రౌండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మిస్తానని, కేజీబీయా పాఠశాలలోని సమస్యలను తీర్చి విద్యార్థినిలకు కష్టాలు తీర్చుతానని, అదేవిధంగా అందులో పనిచేయుచున్న వారి సమస్యలను తీర్చుతానని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల హస్టళ్ళ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మోడల్ స్కూల్ సిబ్బంది, కేజీవీబీ సిబ్బంది శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, ప్రిన్సిపల్స్ రామ, దుర్గ, ఎస్పై డీ.మహేందర్‌లాల్, స్థానిక సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

### ..ప్రధానమంత్రి సూర్యోదయ్ యోజన పథకం

### ... భారీగా సబ్సిడీ



చండూరు,3ఫిబ్రవరి,ప్రభాతవార్త: ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ప్రధానమంత్రి సూర్యోదయ్ యోజన పథకం కింద రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌కు ఇస్తున్న సబ్సిడీని భారీగా పెంచేందుకు సిద్ధం అయినట్లు ప్రకటించింది. సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలంటే భారీగా ఖర్చు ఉంటుంది. సామన్య ప్రజలకు అంత వెచ్చించలేని స్థితి ఉంటుంది.అందుకే ప్రజలకు రుణ భారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టం అందజేసేందుకు ప్రధానమంత్రి సూర్యోదయ్ యోజన పథకం తీసుకువచ్చింది.ఈ పథకం కింద సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేసుకునేవారికి ఇప్పుడు 40శాతం సబ్సిడీ ఇస్తుండగా, దానిని 60శాతం పెంచేందుకు సిద్ధమైనట్లు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ప్రకటించారు. ఇంతకీ ఈ పథకం వివరాలేంటో చూద్దాం...

దేశంలో విద్యుత్ వినియోగం నానాటికీ పెరుగిపోతుంది. దీంతో అందుకు అనుగుణంగా పునరుత్పత్తి ఇంధనాన్ని వినియోగించుకునేలా సౌరవ్యవస్థ ద్వారా విద్యుత్ పొందేందుకు వీలుగా సోలార్ సిస్టమ్ అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఐతే సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. సామన్య ప్రజలకు అంత మొత్తం వెచ్చించలేని స్థితి ఉంటుంది, అందుకే ప్రజలకు రుణ భారం లేకుండా భారీగా సబ్సిడీ ఇస్తూ సోలార్ సిస్టం అందజేసేందుకు ప్రధానమంత్రి సూర్యోదయ్ యోజన పథకాన్ని తీసుకువచ్చింది.ఈ పథకం కింద సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేసుకునేవారికి 40శాతం సబ్సిడీ అందించేది కేంద్ర ప్రభుత్వం.ఈ సబ్సిడీని 60శాతానికి పెంచే యోజనలో ఉన్నట్లు కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్ ప్రకటించారు.300ల యూనిట్లకంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న వినియోగదారులు ఈ సోలార్ సిస్టం కోసం ధరఖాస్తు చేసుకుంటే కేంద్రం 60శాతం సబ్సిడీతో అందిస్తుంది, మిగిలిన 40శాతం రుణాన్ని లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుంది.కాగా ఈ పథకం ప్రతి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సిపిఎస్ఈ) ఏర్పాటు చేసిన స్పెషల్ పర్పస్ వెహికిల్స్ (ఎస్‌పివి) ద్వారా ఈ పథకం అమలు చేయడం జరుగుతుంది.ఇక రుణాల చెల్లింపు కాల పరిమితి 10 సంవత్సరాల వరకు ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు.40శాతం డబ్బులు ఎప్పుడైతే చెల్లిస్తారో అప్పుడే రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్స్టాలేషన్ చేస్తారు. ఒకవేళ అవసరానికి మించి విద్యుత్ ఉత్పత్తి అయినట్లైయితే దానిని డిస్కంలకు విక్రయించవచ్చని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.కాగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో ఈ పథకానికి సంబందించిన వివరాలను కూడా వెల్లడించింది. ఈ పథకం ద్వారా 10మిలియన్‌లమంది లబ్దిదారులు రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్‌ల ద్వారా 300 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిద్వారా సంవత్సరానికి రూ.15 వేల నుండి 1 లక్ష ,80వేలవరకు ఆదా అవుతుందని చెప్పారు. ఇక కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టివి సోమనాథ్ మాట్లాడుతూ రూఫ్‌టాప్ సోలార్ సిస్టం కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.10వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు.

## కారు అద్దాలు ధ్వంసం చేసి రెండు లక్షలు చోరీ



మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : అగి ఉన్న కారు అద్దాలు ధ్వంసం చేసి అందులో రూ.2లక్షలు ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెంలో జరిగింది. టూటౌన్ పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గౌరు శ్రీనివాస్ వేములపల్లి మండలకేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులో రూ.2లక్షలు డ్రా చేసి డబ్బు సంచి కారులోనే ఉంచి రామచంద్రగూడెంలో కారు నిలిపి తన స్నేహితుడి ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా గుర్తు తెలియని వ్యక్తులు కారు డ్రైవర్ సీటు వైపు అద్దం పగులగొట్టి కారులోని నగదును ఎత్తుకెళ్లారు. కారు వద్దకు చేరుకున్న శ్రీనివాస్ చోరీ విషయం గమనించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నల్లగొండ నుండి క్లూస్‌టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సిఐ నర్సింహారావు తెలిపారు. కాగా అరు నెలల క్రితం ఇదే తరహాలో దామరచర్ల మండలకేంద్రంలో రెస్టారెంట్ ముందు అగి ఉన్న కారు అద్దం పగులగొట్టి డబ్బు సంచి ఎత్తుకెళ్లగా నాలుగు రోజుల క్రితమే ఒంగోలు వాసిని అదుపులోకి తీసుకోగా, ఇదే తరహా చోరీ జరగడం అనుమానాలకు తావిస్తోంది.

## త్వరలో యాదాద్రి కొండపైకి ఆటోలు

### -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి కొండపైకి త్వరలో ఆటోలు పంపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. శనివారం యాదాద్రి ఆలయంలో ఈవో కార్యాలయంలో ఆటలో కొండపైకి పంపేందుకు అధికారులతో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.



# కెజిబివి నూతన భవన పరిశీలన

త్రిపురారం,3ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండలంలోని రెడ్డీస్ ల్యాబ్ ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న నూతన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఎంఈవో బాలాజి నాయక్ వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బాబాసాయిపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కెజిబివి పాఠశాల నిర్మాణానికి రెడ్డీస్ ల్యాబ్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. పాఠశాలను త్వరలో స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డితో ప్రారంభించనున్నట్లు బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. పాఠశాలలో విద్యార్థులు



తాగు నీటి సౌకర్యం కొరకు మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపును పరిశీలించారు. పాఠశాలకు అవసరమైన విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వారి వెంట పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు: ప్రత్యేకాధికారి జ్యోతిలక్ష్మి

యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనందున అయా పంచాయతీల్లో తాగునీటి ఎద్దడి నివారణతో పాటు విద్యుత్, పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పచ్చదనం తదితర సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ ఎంపిడిఓ, ప్రత్యేకాధికారిణి గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లితండా గ్రామాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అమె అక్కడ స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో సమావేశాన్ని నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా, స్థానిక తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వాటి సమయపాలన నిర్వహించాలని, వననర్సరీల నిర్వహణలో ఉపాధి హామీ సిబ్బంది అప్రమత్తంగా



ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించారు. అనంతరం యాద్గార్‌పల్లిలో సిబ్బందికి వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి బంటు విజయ్‌కుమార్, సంతోష్, లావణ్య, గ్రామసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఓ జ్యోతిలక్ష్మిని పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -మీనా కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం..

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కోరారు. శనివారం పట్టణంలోని రామచంద్రగూడెం వద్ద మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీగ్లోబల్ విజార్డ్స్, రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ హైద్రాబాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీక్లబ్ సహకారంతో అయా విభాగాల డాక్టర్లు అందించిన కంటి, క్యాన్సర్, ఈఎన్టి, జనరల్ వైద్య సేవలను కొనియాడారు. సుమారు 350మందికి ప్రముఖ డాక్టర్లు వైద్య సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్, డాక్టర్ సుమయ్యబూతుల్, రోటరీక్లబ్ గ్రేటర్ హైద్రాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేన్, నంబూరి వెంకటరాజు, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వాణి, మెగా క్యాంపు కో-ఆర్డినేటర్ కరుణాకర్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

## ఆర్అండ్‌బి క్వాలిటీ కంట్రోల్ సీఈ సతీష్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేదంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బి క్వాలిటీ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ సిఈ సతీష్ హెచ్చరించారు. శనివారం మిర్యాలగూడ పట్టణం మీదుగా చేపడుతున్న కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల నుంచి శాంపిల్స్ సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు నిర్మాణం కోసం 13 కోట్లు మున్సిపల్ నిధులు మంజూరు కాగా ఇప్పటి వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేసినట్లు తెలిపారు. డివైడర్‌కి ఇరువైపుల 35ఫీట్ల మేర రోడ్లు నిర్మిస్తున్నామని, అత్యాత పుట్‌పాత్, వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్ఈ పుల్లా దాసు, ఈఈ శ్రీనివాస్‌కుమార్, నేషనల్ హైవే ఈఈ యుగంధర్, డిఈ నర్సింహ్మారావు, జేఈ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతి

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వయస్సు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ నియామకపు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ దివ్యారెడ్డికి వీఆర్ఏల వారసుల వినతి అందించారు. జీవోల ప్రకారం వారసులకు ఉద్యోగ నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని తహసీల్దార్‌కు వినతిలో పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో వారసులు బొడ్డు రామకృష్ణ, షేక్ మహమూద్, నగేష్, జానయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

# ఓటు నమోదును వేగవంతం చేయాలి

## ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పురస్కరించుకొని మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య తహశీల్దార్లను ఆదేశించారు. ఓటు నమోదుపై శనివారం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో తహశీల్దార్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబుతో పాటు పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోషక విలువల గురించి ఆహారం గురించి తెలుసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యానికి అవసరమైన పోషక విలువలు ఎలా వస్తాయి, ఎలాంటి ఆహారం స్వీకరించాలి అనే అవగాహన ఎంతో అవసరమని పెరల్‌ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ డి.సి.ప్రకాశ్ అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, పోషక విలువలు, సమతుల్య ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆరోగ్యం గురించి అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈకార్య క్రమంలో భాగంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామసీమల అభివృద్ధి

పాలకీడు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామసీమల అభివృద్ధి జరుగుతుందని పాలకీడు మండల పరిషత్ అధ్యక్షుడు భూక్య గోపాల్ అన్నారు. శనివారం పాలకీడు మండలం గుడుగుంట్లపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జడ్‌పిటిసి మాలోతు బుజ్జినాయక్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు రూ.5 లక్షలు మంజూరు చేయగా నేడు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీ విజయవంతంగా అమలు అవుతుందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు త్వరగా అమలు చేసేందుకుకసరత్తులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసి దొంగల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నీమానాయక్, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపివో దయాకర్, మాజీ సర్పంచులు బూసిపల్లి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, జిల్లా నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, రామాంజరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

# పదవికి మాత్రమే విరమణ, ప్రజా సేవకు కాదు: సట్టు

రాజాపేట (ప్రభాతవార్త): గ్రామపంచాయతీ పాలకవర్గనంకు కేవలం పదవికి మాత్రమే విరమణ అని, ప్రజాసేవకు, గ్రామ అభివృద్ధికి కాదని, నిరంతతరం సేవలో భాగస్వాములు అవుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చాకలి ఐలమ్మ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. రాజాపేట గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ అభినందన సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అధికారుల పాలనలో అవసరమైన స్థలాలు సూచనలు అందించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత పాలకవర్గ సభ్యులు మరింత ఉన్నత పదవులు దక్కించుకోవాలని అన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. రాజాపేటలో ఏ పార్టీల వారైనా స్నేహపూర్వక పోటీ వాతావరణం ఉంటుందన్నారు. రేగు ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్దులు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడం సంతోషకర విషయం అన్నారు. ఈ సందర్భంగా సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, వార్డు సభ్యులు ఎర్రగోకుల జస్వంత్,



ఇతరులను సన్మానించి అభినందించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు చెప్పారు.




## 14 జిపిలలో బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



మండలంలోని 14 గ్రామపంచాయితీలలో శనివారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. మేళ్లచెరువు, రేవూరులలో ఎంపిడివో మహ్మద్ఇసాక్ హుస్సేన్,హేమ్లతండా, వెల్లటూరులో తహసిల్దార్ పోలేని జ్యోతి, కందిబండ, నల్లబండగూడెంలలో ఎంపివో కందుల వీరయ్య, రామాపురం, యతిరాజపురంతండాలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వేపలమాదారం, ఎర్రగట్టుతండాలో పంచాయితీరాజ్ ఏఈ కోమారి రంగరాజు, కప్పలకుంటతండా, రామాంజనేయతండలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరికుప్పల వెంకన్న, వెంకటరామాపురం, మంగలికుంటతండాలో పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్య క్రమాలలో కార్యదర్శులు కామిశెట్టి నాగేంద్రబాబు, కారపాటి వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, షేక్ నాగుల్‌మీరా, సునావత్ శ్రీనివాస్ జి.దీప్తి, పండిళ్లపల్లి గురవారెడ్డి, లావుడ్య రవీంద్రనాయక్, కొత్త ఉపేందర్, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, ఆకాశపు పవన్‌కుమార్, బండి రామకృష్ణతోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.కే.అద్వానీకి భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషం

**-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్**

రాజాపేట (ప్రభాతవార్త):



మాజీ ఉప ప్రధాని, బీజేపీ వ్యవస్థాపక సభ్యులు ఎల్.కె.అద్వానీకి భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషకరమైన విషయమని భువ నగిరి జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా జీవితంలో పారదర్శకత జవాబు దారీతనం రాజకీయ విలువలకు కట్టుబడి దశాబ్దాలుగా దేశ పౌరసత్వ సంస్కృతికి బాధ్యతలతో నిర్వర్తించిన కృషీవలుడు ఎల్.కె.అద్వానీ అన్నారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడడంలో కోట్ల కోట్లమంది భారత ప్రజలలో తాను కూడా ఒకడిని కావడం తనకెంతో గర్వంగా ఉందని అశోక్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## బొందుగుల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట (ప్రభాతవార్త):



బొందుగుల గ్రామంలోని బీజేపీ కార్యకర్త కల్లూరి వెంకటేష్ తండ్రి సత్యనారాయణ మరణించగా శనివారం బీజేపీ గ్రామ శాఖ తరపున 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు ఉన్నారు.

## హరిలాల్ మృతి బాధాకరం

చందంపేట,3ఫిబ్రవరి,(ప్రభాతవార్త): మండలంలోని మోత్యా తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ హరిలాల్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మోత్యాతండాలో హరిలాల్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిలాల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆకాంక్షించారు. హరిలాల్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొండేటివ మల్లారెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ,స్థానిక మాజీ సర్పంచ్ అర్జున్ సింగ్, పాపా నాయక్, గోవర్ధన్, ముత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉన్నారు.

## యాదగిరిగుట్ట సీఐని సన్మానించిన మహేందర్ గౌడ్

రాజాపేట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాలరావు ను శనివారం రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



మండలంలోని భీల్యానాయక్‌తండాలో సిసి రోడ్డు పనులకు జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, ఎంపిటిసి శౌరినాయక్‌లు పనులు ప్రారంభించారు. జిల్లా ప్రజాపరిషత్ స్టేట్ మాచింగ్ గ్రాంట్స్ నుంచి మంజూరైన రూ.3 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో మిగిలి ఉన్న రోడ్లను కూడా సిసి రోడ్లుగా మా ర్చేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోతు కోటానాయక్, మోతీలాల్‌నాయక్, బాలునాయక్, కాంతారావు, బాబునాయక్, వాంకుడోతు హనుమానాయక్, రమేష్‌నాయక్, భోజ్యానాయక్, గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

మఠంపల్లి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త



కానుకమాత సిల్వర్ జూబ్లి ఉత్సవాలను పురస్కరించుకొని మండలకేంద్రంలోని కానుకమాత దేవాలయం ఆవరణలో శనివారం కానుకమాత నిర్వాహకకమిటి సభ్యు లు మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో సమారు 20మంది మహిళలు పాల్గొని అందమైన ముగ్గులను రంగులతో అలంకరించారు. గెలుపొందిన మహిళలకు కమిటి సభ్యులు ప్రోత్సా హక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కానుకమాత దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లకు ఘనమైన రీతిలో సన్మానం

మేళ్లచెరువు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ సర ్పంచ్‌లకు ఘనమైన రీతిలో సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. బేత కల్పన వీరనాగిరెడ్డి, భూక్య పద్మ, సోమనబోయిన సునీత, బాణోతు లక్ష్మి, తుమ్మల అన్నపూర్ణమ్మ, బదావత్ పోరి, గొట్టెముక్కుల సుమలత, ధరావత్ లక్ష్మి, భూక్య భిక్షం, సంద్రపంగు అబ్రా హాం, కందుకూరు గురవయ్యలను పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, తహసిల్దార్ పోలేని జ్యోతి, కందుల వీరయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు అన్ని శాఖల అధికారులు, కార్య ్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పొట్టేవానితండా గ్రామ సర్పంచ్ ఘన సన్మానం

పెద్దవూర, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): పొట్టివాణితండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 5 సంవత్సరాలు విజయవంతం గా పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రూపారెడ్డి గారు మరియు ఉపాధ్యాయులు శ్రీ ఇరుమాది పాపిరెడ్డి గార్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారి సేవలు కొనియాడారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ రమావత్ విజయ దాశ్రు గారిని కూడా ఘనంగా సన్మానించారు.

# పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

ఆలేరు ప్రభాతవార్త:

వృత్తులన్నింటిలోను ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైందని శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. శనివారం విద్యాలయంలో జరిగిన స్వపరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. డాక్టర్లను, ఇంజనీర్లను, లాయర్లను, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను ఎవరిని తయారు చేయాలన్నా ఉపాధ్యాయులే కీలకమని ఆయన అన్నారు. విద్యార్థులు శ్రద్ధాసక్తులతో శ్రమిస్తే విజయం సాధించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయునిగా సీస హాసిని, ఎంఈఓగా ఆలేటి రేవంత్, డిఈఓగా జెట్ట మణిదీప్, డిప్యూటీ ఈఓగా గందమల్ల గౌతమ్, కలెక్టర్‌గా పస్తం సంజయ్, డిప్యూటీ కలెక్టర్‌గా ఆరె మహేశ్, ఎంఎల్యేగా గ్యార నిఖిల్, మంత్రిగా మాలోతు సందీప్, డాక్టర్లుగా పత్తినంద కిశోర్, తునికి సాహితి, మంగ హంసిక, ఎంపీగా కంకల రేఖాశ్రీతో పాటు వివిధ విషయాలను బోధించే ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ తమ విధులను చక్కగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేష్, గుగ్గిళ్ల జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, గుండు లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్ల తేజ కోరారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టడీ మెటిరియల్‌ను సద్వినియోగం చేసుకొని, రాబోయే పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల తరగతి క్లాసుల్లోకి కోతులు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు తెల్లందంతో గ్రిల్స్ ఏర్పాటు చేయమని రూ.5వేలు సహాయాన్ని అందజేశారు. అనంతరం గ్రామంలోని యువకులు క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, బొల్లారం జగదీష్, పాముల రాజు, బొల్లారం రంజిత్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

వలిగొండ, ప్రభాతవార్త :

పట్టణంలోని సాయినగర్‌లో నివాసం తండ్రి, ఇద్దరు కొడుకులు, తండ్రి రంగరాజు, మధుసూదన్ (85), రంగరాజు, వేణుగోపాల్, రంగరాజు, ఆనంద్‌కుమార్ ఉంటున్నారు. శుక్రవారం రాత్రి చిన్నకుమార్ ఆనందర్ (49) అనుమానస్థితిలో మృతిచెందాడు. వాంటింగ్ చేసుకుని మృతిచెందాడు భార్య రంగరాజు, శిరీష వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి , అనంతరం కుటుంబసభ్యులు అందించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డీ.మహేందర్‌లాల్ అన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రామకృష్ణయ్య ప్రమాదవశాత్తు చింతచెట్టు పైనుంచి జారిపడి మృతి చెందగా వారి కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎసన గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చంచు శ్రీనివాస్, పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాయతి రాజు, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, ఎరుకల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:




తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో నృత్యాలు చేసి వారి ప్రతిభను చాటుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ, మాజీ ఉపసర్పంచులు ఎరుకల వెంకటేష్ గౌడ్, గొప్ప సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల కేంద్రం కొల్లూరు గ్రామానికి చెందిన కాంద్రాజు చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సహకారంతో శనివారం దశదినకర్మకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, శంకరయ్య, గాజుల వెంకటేష్, అచ్చిని బిక్షపతి, నల్లమాస భాస్కర్, కాన్రాజ్ సురేష్, మస్తాన్, బర్పటి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీ టికెట్ కోసం జనగాం ఉపేందర్ రెడ్డి దరఖాస్తు

ఆలేరు ప్రభాతవార్త:



భువనగిరి ఎంపీ టికెట్ కోసం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, అందుకు నాకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లల మరి శంకరయ్య, గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుంభం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పెద్ద గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కందాడి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితోపాటు పాక మల్లేష్ యాదవ్, మరి నరసింహారెడ్డి, సామ మోహన్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, కందాడి యాదిరెడ్డి, తవిటి తిరుమలేష్‌పాల్గొన్నారు.

# మృతుడు సోమయ్య కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన లోడి సోమయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ హాస్పిటల్‌లో తెల్లవారు జామున మృతి చెందిన విషయం తెలిసిన స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మృతుని స్వగృహం వద్ద వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాకారాన్ని అందించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ మల్లయ్య, లోడి శంకర్, నాతి రాజు, రంగ సత్యనారాయణ, మలగ బీరయ్య, లోడి రాములు, కోరే మల్లయ్య, కోరే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5 నుండి 12 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు

గుండాల ప్రభాతవార్త:

పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 5 నుండి 12 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నిర్వహించి ప్రీ ఫైనల్ పరీక్ష ఫలితాలను 13 నుంచి విడుదల చేసి విద్యార్థులకు సమాచారం ఇవ్వాలంటూ డిఈఓ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

# 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్‌లు కోరారు. శనివారం 26న జరిగే సమ్మెకు సంబంధించి సమ్మె నోటీస్‌లు హుజూర్‌నగర్ మండలకేం ద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో లావణ్యకి సమ్మె నోటీస్ అందించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ సామాన్య ప్రజల, కార్మిక, కర్షక కనీస హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రజలలో జాతీయత అంటూ ఆచరణలో విదేశీ జపం చేస్తూ కార్పోరేట్ శక్తులకు కొము్మ కాస్తుందన్నారు. దేశ వనరులను సమకూర్చే ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మివేస్తూ ప్రభుత ్వ సంస్థలను నిరీ ్వర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. పేదలకు ఉపయోగపడే స్కీంలను ప్రైవేటీకరణ చేస్తుందని, కారి ్మకవర్గం ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మికచట్టాలను 4 చట్టాలుగా మార్చికార్మికులను కట్టుబానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని విమర్శించారు. కార్మిక సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరాస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు వైఫల్యాలపై ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాల సంయుక్త



కిసాన్‌మోర్చా ఐక ్యంగా పిలుపునిచా ్చయని తెలిపారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు, వివిధ రంగాలలో పని చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయ ప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అస్సా నియా, కార్మికులు సురభి వెంకటేశ్వర్లు, కలగొట్ల వెంకటరెడ్డి, కనకయ్య, రంగారెడ్డి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దస్తావేజు లేఖరుల సమస్యలను పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



దస్తావేజ లేఖరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దస్తావేజు లేఖరుల వెల్ఫేర్ అసోసియేషన్ హుజూర్‌నగర్ అధ్యక్షులు నక్క బాలుగౌడ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ షఫీకు ఆ సంఘ నాయకులు శనివారం వినతిప త్రం అందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధాన వ్యక్తులుగా నిలుస్తూ సేవ లందిస్తున్న దస్తావేజు లేఖరులకు ప్రభుత్వం లైసెన్స్‌లు అందించి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వానికి ఎన్నోసార్లు వినతిప త్రాలు ఇచ్చినా గత ప్రభుత్వ హయాంలో సమస్య పరిష్కరించలేదని కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయ కులు మహ్మద్ అలీం, కాలువ వీరేశ్వరరావు, అస్రఫ్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అక్కమ్మకు ఘన సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం -15లో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ బిఎల్‌వో అక్కమ్మకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర ్భంగా ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డ్, ఉత్తమ బిఎల్‌వో అవార్డ్‌కు ఎంపికై సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు ద్వారా అందుకున్న సందర్భాన్ని పురస ్కరించుకొని శనివారం కనకదుర్గ అమ్మవారి దేవాలయంనందు శ్రీఅన్నమయ్య భజన మండలిబృందం సభ్యులు శ్రీమతి అక్కమ్మకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి, చప్పిడి భిక్షం, ఆకుల రాము, రజని, వెన్న పద్మ,



డి.అనంతలక్షి ్మ, పెద్ది పుష్ప, కొట్టు ఆండాలు, రేణుక, గోవర్దని, నాగమణి, నారమ్మ, పలువురు మహిళలు, అవార్డ్ గ్రహీత అక్కమ్మను ఈ సందర్భంగా అభినందించారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మె కరపత్రం విడుదల

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె కరపత్రాన్ని శనివారం నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో ఆటోస్టాండ్ వద్ద ఆటో కార్మికులతో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి విడుదల చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థలు, సహజవనరులను కార్పో రేట్ల పరం చేస్తుందని వ్యూహాత్మక అమ్మకాలపేరుతో ప్రభుత్వరంగ సంస్థలలో 100శాతం వాటాలను తెగనమ్ముతుందని దీంతో కార్మికులకు నష్టం వాటిల్లుతుందన్నారు. రవాణారంగ కార్మికులపై ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాలను వెంటనే ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మి కులు జొన్నలగడ్డ వెంకన్న, సుధాకర్, కొత్త రాములు, శ్రీను, చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే ప్రాణాలు హరీ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిలో పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ప్రజలు నడిచే ఫుట్‌పాత్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. నిత్య ం వందలాది మంది ప్రజలు సంచరించే ఈరహదారిలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ గోడ లేకుండా ఉంది. ఈ ఫుట్‌పాత్‌పై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ను పక్కకు జరపడంగానీ, లేదా రక్షణ వలయంగానీ ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి పలువురు తీసుకు వెళ్లినా ఫలితం లేకుం డా పోయిందని అంటున్నారు. అనుకోకుండా ఎవరైనా ఈ ట్రాన్స్‌ఫార్మర్ ముట్టుకొని విద్యుత్ షాక్‌తో మానవ ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందిస్తే మ ంచిదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ట్రాన్ ్సఫార్మర్‌ను



వెనక్కు జరపడం కానీ, రక్షణగోడ నిర్మించడం గానీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా మహిళ వైద్యుల దినోత్సవం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్ ్స‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళ వైద్యుల దినోత్సవాన్ని శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న వైదా ్యధికారిణిలు పున్న నాగిని, డాక్టర్ ఎర్రమాల సీతా మహాలక్ష్మి, హోమియో వైద్యాధికారిణి రాయల శృతిలను పూలమాలలు, శా లువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ఛార్టర్డ్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డిలు మాట్లా డుతూ వైద్యరంగంలో మహిళ వైద్యాధికారిణిల సేవలు అద్భుతమని కొనియాడారు. కరోనా సమయంలో సమాజానికి వైద్యసిబ్బంది అందునా మహిళ వైద్యసిబ్బంది అందించిన సేవలు అసామాన్యమైనవన్నారు. వైద్యం నిమిత్తం పేద వర్గాల ప్రజలు ఎక్కువగా ఆశ్రయించే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని ప్రజలు ఈసేవలను



వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ పవిత్ర వైద్యవృత్తిని చేపట్టి పేద వర్గాల ప్రజలకు వైద్య సేలందించడం ఆనందంగా ఉందని లయన్స్‌క్లబ్ మాసేవలను గుర్తించి సన్మానించడంతో మా బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో శ్రీనివా స్, ఎం.జె.ఎఫ్ లయన్ కట్ట శ్రీనివాసరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, గుండా సత ్యనారాయణ, క్లబ్‌సభ్యులు రాచకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివా స్, మాతంగి సైదులు, యారవ సురేష్, దేవులపల్లి శంకరాచారి, హరికృష్ణ, సాగర్, శ్యాంసుందర్‌రెడి ్డ, నర ్సయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీకూలీల సభలో వ్య.కా.సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజ యనాయుడు మాట్లాడుతూ వ్యవసాయ కారి ్మకులకు, ఉపాధి కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుతా ్వలు ఇండ్లు నిర్మించి ఇవా ్వలని, కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య ం, ఉచిత విద్య అందించాలని, ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200రోజుల పని చూపించాలని, రెండుపూటలా మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ కి అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఉస్తేల నారాయణరెడ్డి, సారెడ్డి పాపిరెడ్డి, గొంగరెడ్డి, భద్రారెడ్డి, రావుల సత్యం , సింహాద్రి, శ్రీని వాసరెడ్డి, పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడివో బానాల శ్రీనివాస్‌కు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెనోటీసును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు చేసేది సిఐటియు మాత్రమేనని అన్నారు. . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ,సిఐటియు నాయకులు నగరకంటి నరసయ్య,ధనియాకుల శ్రీనివాస్, ఒగ్గు మట్టయ్య, గుగ్గిళ్ల ఏడుకొండలు, దోసపాటి విజయ్‌కుమార్, ఒగ్గు నరేష్,పాల్గొన్నారు.



# జాతీయస్థాయిలో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




నాగార్జునసాగర్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త): జనవరి 28 నుండి 31 వరకు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో కార్గొన్ జిల్లాలో మొత్తం 28 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయస్థాయి జూనియర్ నెట్‌బాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు మూడవ స్థానం దక్కించుకుంది. ఈ తెలంగాణ బాలికల విభాగంలో సెయింట్ జోసఫ్ హై స్కూల్ విద్యార్థినిలు బి.కీర్తన, ఎస్.కె. రిజ్వానా, బి.మహేశ్వరి ఉండడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ, సూపీరియర్ సిస్టర్ బాల ట్రీజా, సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు హనుమకుమార్, శివకుమార్, జానకి, పాఠశాల పిఈటి కిరణ్‌కుమార్‌లు అభినందించారు.

## వింత విచిత్రం .. గ్యాస్ బండలో నీళ్ళు



భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త): భూధాన్ పోచంపల్లి మండలంలో వింత విచిత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. జలాల్పురం గ్రామానికి చెందిన కొయ్యడ కాశీనాథ్ ఇండియన్ గ్యాస్ వినియోగదారుడు శనివారం ఉదయం ఇంట్లో వంట చేయడానికి గ్యాస్ పొయ్యిని వెలిగించే గ్యాస్ సిలిండర్ అయిపోయిందని అనుకున్నాడు. కానీ తీరా సిలిండర్ మారుద్దామని చూసేసరికి సిలిండర్ చాలా బరువుగా ఉంది. మరొకసారి అలాగే చేసిన గ్యాస్ పొయ్యి వెలగకపోవడంతో అనుమానం వచ్చి సిలిండర్‌ని ఒక్కసారి ఊపడంతో గ్యాస్ బదులు నీళ్ల ఉన్నాయి. స్థానిక ధర్మశాస్త్ర గ్యాస్ ఇండస్ట్రీ ఏజెన్సీ వారికి ఫోన్ చేయగా దీనికి మాకు సంబంధం లేదు. పైనుంచి వస్తుందని వారు బదిలీయడంతో వినియోగదారుడు వాపోయాడు. ఇలాంటి మోసాలు జరగకుండా గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండలం రఘునాథపురంలో గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వరనయలో వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలనే లక్ష్యంగా వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం జన్మదినం జరుపుకుంటున్న చిన్న గౌరాయిపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం వారి తరపున కొన్ని నోటు పుస్తకాలు వివేకానంద యువజన సంఘానికి ఇవ్వడం జరిగింది. ఇలా అందరి నుండి సేకరించిన పుస్తకాలు వచ్చే విద్యాసంవత్సరానికి స్కూల్‌లో విద్యార్థులందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్ల యాదేశ్, ఉపాధ్యక్షుడు బింగి రాజు, బల్ల రాజు, భోగ శీను, కొంగరి రాజు, బింగి దీపక్, గోలి కిరణ్, గోలి భాను, పిట్టల సత్యనారాయణ, నల్ల శంకర్, బండారి రాజు, గడ్డం శేఖర్, లోక ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాల అందజేత



నాగారం (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఫణిగిరి ప్రాథమిక పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెండెం కృష్ణ అందజేసిన పెద్ద బాల శిక్ష పుస్తకాలను ఫణిగిరి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎం.నారాయణ శనివారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పెద్ద బాల శిక్ష పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాతలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాలకు పెద్ద బాల శిక్ష పుస్తకాలను అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెండెం కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్.రేణుక, పి.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీజ, ఉమ, రమేష్, హేమమాలిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీటీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా పాక లింగమల్లు



నాగారం (ప్రభాతవార్త): రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన ఉపాధ్యాయ సంఘం ధర్మ టీచర్ యూనియన్ (డిటీయూ) రాష్ట్ర అధ్యక్షుడిగా మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పాక లింగమల్లు యాదవ్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈయన ప్రస్తుతం నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని మల్లాపురం గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై పోరాడుతామని అన్నారు. విద్యను ప్రజాస్వామికరించడానికి, విద్య వ్యవస్థలో మార్పులు తేవడానికి డీటీయూ కృషి చేస్తుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన డీటీయూ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాపార సముదాయ పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో షాపులు కోల్పోయిన బాధితులకు న్యూ బస్టాండ్ వద్ద నిర్మించిన షాపులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధిలో షాపులు కోల్పోయిన వారికి పత్రాలు ఇవ్వటం శుభపరిణామం అన్నారు. మిగిలిన వారికి తొందర్లనే పత్రాలు ఇస్తామన్నారు. షాపుల్లో మిగిలిన సౌకర్యాలు ఏర్పాటు చేసి షాపులు ప్రారంభం చేసుకుందామన్నారు.




## అంగన్వాడీలో పోషన్ పక్వాడ కార్యక్రమం

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో శనివారం నాడు ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని సూపర్వైజర్ గౌస్య భేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహార వివరాలను, మరియు పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జి.శారదా దేవి, అంగన్వాడీ ఆయా సుజాత, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): నాగార్జునసాగర్ ఆయకట్టుపరిధిలో సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి శనివారం కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి గెలుపొందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రి పదవి చేపట్టడంతో ఒక దఫా అయినా సాగునీరు వస్తుందన్న ఆశతో నియోజకవర్గ అన్నదాతలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. సాగు నీటి అధికారులు మాకు ఇప్పటి వరకు పాలేరు రిజర్వాయర్ నింపడానికి మాత్రమే ఆదేశాలు వచ్చాయని తెలిపారని, ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నిండిన తర్వాతనే హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలునింపడానికి ఒక దఫా నీరు ఇచ్చి రైతన్నలను ఆదుకోవాలని కోరారు. యాసంగి పంట పొట్టదశకు వచ్చినా ఇంకా పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందించే రైతు బంధు అందక అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక దఫా సాగర్‌నీరు కూడా రాకపోతే వరిపంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే ఆస్కారం ఉందని అన్నారు. రైతుల దయనీయ పరిస్థితిని గమనించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వీధి దీపాలు పునరుద్ధీకరణ

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త): నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో గాంధీ బజార్ నుండి రామాలయం వరకు ఉన్న స్తంభాలకు వెలుగని విద్యుత్ దీపాల విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి దృష్టికి స్థానిక ఓబిసి కాంగ్రెస్ నాయకులు జంగన్న తీసుకెళ్ళడంతో వెంటనే ఆయన స్పందించి నందికొండ మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి పునరుద్ధరించాని కోరారు. దాంతో స్పందించిన మున్సిపల్ కమీషనర్ వెంటనే సిబ్బందిని పంపించి వెలగని విద్యుత్ దీపాలను మరమ్మతులు చేసి పునరుద్దరించారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతి

– ముగ్గురికి తీవ్ర గాయాలు ఆస్పత్రిలో

చికిత్స పొందుతున్న బాధితులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లోకపేట బ్రిడ్జి వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందని అవినాష్ 16 సంవత్సరాలు సంఘటర స్థలంలో మృతి చెందగా పెద్దపల్లికి చెందిన అభిలాష్ 18 సంవత్సరాలు హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతులు స్నేహితులతో కలిసి ముప్పిరితోట గ్రామంలో సర్కస్ చూసి పెద్దపల్లికి వెళుతుండగా ఎదురుగా ముప్పిరితోట గ్రామానికి చెందిన మాదారపు వెంకట్రావు ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. ముప్పిరితోట గ్రామానికి చెందని వెంకట్రావుకు తీవ్ర గాయలే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరఖాస్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాచాపూర్ గ్రామానికి చెందిన అవినాష్ పెద్దపల్లి లో 9వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ధూళికట్ట గ్రామానికి చెందిన కస్సు వజ్జల రామ్మూర్తి కొడుకు సుబ్రమణ్యం,సుల్తాన్‌పూర్ మీదుగా కరీంనగర్ వెళ్తుండగా సుల్తాన్‌పూర్ ఎస్సీ కాలనీ కభంపల్లి మల్లేశం ఇంటి వద్ద గర్రెపల్లి నుండి వస్తున్న ఇసుక ట్రాక్టర్ టిఎస్ 22 టి 3745 అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనంపై వెళ్లున్న





వారిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ మురికి కాలువ దాటి టక్కనున్న ప్రహరీ గోడకు ఢీ కొనడంతో ప్రహరీ గోడ కూలిపోయింది. ఇంటి యజమాని ప్రతిరోజు పక్కనే కూర్చునేవాడని ఈ రోజు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర గాయాల పాలన తండ్రి కొడుకులు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విచ్చలవిడిగా ఇసుక ట్రాక్టర్లు మట్టి టిప్పర్లు రాత్రి పగలు తేడా లేకుండా నడుస్తుండడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు అగ్రహారం వ్యక్తం చేశారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే అక్రమ మట్టి రవాణా జరుగుతుందని మట్టి తిప్పలను ఇసుక ట్రాక్టర్లను రాకుండా చూడాలని పోలీసులకు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావులు పరిశీలించి అధికారులతో మాట్లాడారు.

# పదోతరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమిల్లా ఖాన్ ఆదేశాను సారము ప్రత్యేకం గా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ తరగతులు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి డిఆర్పియం శేఖర్,ప్రభుత్వ పాఠశాలల్లో పెద్దపల్లి జిల్లాలో అనుభవం కలిగిన మోటివేషన్ ఉపాధ్యాయులు కృష్ణమోహన్ ఎస్ఏ(బయోసైన్స్) నరేష్ ఎస్ఎ(బయోసైన్స్) మంజుల ఎస్ఎ(హింది) జూలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల మానసిక, శారీరక విషయాలపైన అవగాహన కల్పించారు. విద్యార్థు లందరూ 10 జిపిఎ పై దృష్టి పెట్టాలని డిఆర్ పిఎం షేక్ విద్యార్థులను కోరారు. విద్యార్థులకు సత్ప్రవర్తన,ధ్యానం చేయడం క్రమశిక్షణతో నడుచుకోవడం లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం తదితర అంశాలను వివరించారు. మానవ జన్మ పరిణామ విధానాన్ని విద్యార్థులు ఎంచుకోవాల్సిన లక్ష్యాన్ని పదవ తరగతి ఫలితాల సాధన గురించి చక్కని కథలతో కూడిన విషయాలతో పోలుస్తూ వివరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడివో వేణుగోపాల్‌రావు, ఎంపివో కిరణ్ హాజరై విద్యార్థులు మంచి ఉత్తీర్ణత



సాధించాలి. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి.లచ్చయ్య, తెలుకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్, డి.రమేష్, ఉపాధ్యాయులు నాగభూషణం, సంజీవరెడ్డి, రాంప్రసాద్, కేశవులు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక,మట్టి తరలిస్తే కఠిన చర్యలు

– కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ జహెద్ పాషా




కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసకుంటామని మండల తహసీల్దార్ జహీర్‌పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానేరు,హుస్సేన్ మియా వాగు నుండి ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలించి గ్రామంలో డంపులు ఏర్పాటు చేసి రాత్రి వేళలో లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని అక్రమంగా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వాగు నుంచి ఇసుక తరలించాలంటే తప్పనిసరిగా అనుమతి పొందాలని వారు సూచించారు. అలాగే మండల కేంద్రంలోని పాండవుల గుట్ట నుంచి తెల్లవారుజాముల కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే జెసిబి లు ట్రాక్టర్లు సీజ్ చేస్తామని వారు హెచ్చరించారు. ఆదివారం అధికారులు లేని సమయంలో ఇదే అదునుగా మట్టి ఇసుక అక్రమంగా తీసుకుపోతున్నారని మా దృష్టికి వచ్చిందని వారు తెలిపారు. అలాంటి వారిపై నిర్దాక్షిణ్యంగా కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

## జూలపల్లి సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్‌కు ఘనసన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ఎస్సీ కాలనీలో జూలపల్లి గ్రామసర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్ కు ఎస్సీ కులపెద్ద మనుషులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నిరంతరం పేద ప్రజల కోసం కృషి చేసిన నాయకులు బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా ప్రజల వద్ద నుండి పాలించిన నాయకులు సర్పంచిగా ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్సీ కులపెద్ద మనుషులు అందరూ మీరు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ సభ్యులు మానుమండ్ల సంపత్,కుల పెద్ద మనుషులు నెరువట్ల హనుమయ్య,నెరువట్ల తేజు రాజు,మొదుంపల్లి బుచ్చయ్య, మానుమండ్ల శ్రీనివాస్,బెజ్జంకి సంతోష్ కుమార్,ఎదుల్ల అంజయ్య, మానుమండ్ల దుర్గయ్య, నెరువట్ల నరసయ్య, నెరవట్ల శంకరయ్య,మొదంపల్లి భూమయ్య,మానుమండ్ల భూమయ్య,మానుమండ్ల కనకయ్య,నెరువట్ల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్లు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించిన ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం రోజున కుట్టుమిషన్లు శిక్షణ పొందిన వారు మొత్తం 33 మంది శిక్షణ తీసుకోగా 27 మంది అర్హులయ్యారు. అర్హులైన 27 మందికి ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో కిరణ్,ఏపిఓ సదనాందం,పంచాయతీ కార్యదర్శులు కిరణ్,సతీష్,సంధ్యారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పద్మశాలి సంఘం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని 5వ వార్డులోని బిసి కాలనీ పద్మశాలి కుల సంఘం నాయకులు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంను కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తమ కుల సంఘ భవనానికి ప్రహరి, బిసి కాలనీలో పలు సిసి రోడ్లు మంజూరు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్‌పల్లి రామయ్య, దూస శంకరయ్య, మారంపల్లి నాగభూషణం, సామల గౌరయ్య, దండే సురేష్, దూస కైలాసం, ఆడేపు గంగరాజు, అడిగొప్పుల రాజేశం, దండే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మర్లవాడలో బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి



చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణ శివారులో ఉన్న మర్లవాడ వద్ద ఆర్‌టిసి అధికారులు బస్టాప్‌ను ఏర్పాటు చేయాలని 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. మర్లవాడ వద్ద సుమారు 150 కుటుంబాలు ఉన్నాయని వారు ఆర్‌టిసి బస్సును వినియోగించుకోవాలంటే రెండు కిలోమీటర్లు ఖాళీనడకన వెళ్లవల్సి వస్తుందని అన్నారు. నిత్యం ఈ ప్రాంతం నుండి విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు వెళ్లడంతో నిత్యవసరాల కోసం ఇక్కడి ప్రజలు చొప్పదండి పట్టణానికి ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారని అన్నారు. స్థానికంగా బస్టాప్ లేకపోవడంతో మర్లవాడ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయమై కౌన్సిలర్ కొట్టె అశోక్ శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు తెలుపడంతో వెంటనే ఆయన ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో మాట్లాడారు. తక్షణమే బస్టాప్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు మునిగాల చందుగౌడ్, సంబోజి సునిల్, తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో దారుణ హత్య



**కేతేపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో వంటల సైదులు (38) అనేవ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. శాలిగౌరారం సిఐ రాఘవరావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో సెంట్రింగ్ పనిచేస్తూ నివసించే వంటల సైదులను శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల నుండి 10 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యాడని తెలిపారు. ఈ కుటుంబ నేపథ్యంలోనా, వివాహేతర సంబంధం లేక ఆర్థిక లావాదేవీల కారణంగానా అనేది త్వరలో తెలుసుకుంటామన్నారు. మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈయన వెంట కేతేపల్లి ఎస్ఐ. శివతేజ, పోలీస్ సిబ్బంది వున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలున్నారని, కాని భార్య ఇద్దరు పిల్లలతో హైద్రాబాద్‌లో ఉంటున్నరని, పెద్ద కొడుకు చందు తండ్రి వద్ద వుంటున్నట్లుగా తెలుస్తుంది.

## సాగు నీటికై లిఫ్టుల మంజూరు

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

కోదాడ, అనంతగిరి మండలాల పరిధిలో గల ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందించేందుకు లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రకటించారు. అనంతగిరి మండలంలోని శాంతినగర్, కోదాడ మండలంలోని రెడ్లకుంట గ్రామం వద్ద ఈ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించినట్లు తెలిపారు. శాంతినగర్ వద్ద ఉత్తమ్ పద్మావతి లిఫ్టు ఇరిగేషన్ స్కీంకు రూ. 5.3 కోట్లు, రెడ్లకుంట పాలేరు వాగుపై రూ. 47.64 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి లిఫ్టు ఇరిగేషన్ కింద కొత్తగూడెం మేజర్ చివరి భూములు ఐదు వేల ఎకరాలు పారుతాయన్నారు. ఈ స్కీం ద్వారా అనంతగిరి, కోదాడ, మండలాల పరిధిలోని గోండ్రియాల, కొత్తగూడెం, బొజ్జగూడెం తండా, మొగలాయికోట, శాంతినగర్, తమ్మరబండపాలెం, తిరు అన్నారం, చిమిర్యాల, లక్కారం, నల్లబండగూడెం, గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రెడ్లకుంట స్కీం ద్వారా కోదాడ మండలం పరిధిలోని రెడ్లకుంట, నల్లబండగూడెం, కాపుగల్లు గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రెడ్లకుంట లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు.

## కొత్తగూడెంలో జాతీయజెండా దిమ్మె ధ్వంసం



**గరిడేపల్లి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో జాతీయజెండా దిమ్మెను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న జాతీయజెండాను ఎగురవేసేందుకు నిర్మించిన దిమ్మెను గుర్తుతె లియని దుండగులు కూల్చివేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం ధ్వంసం అయిన దిమ్మెను చూసిన గ్రామస్తులు వెంటనే పంచాయతీ కార్యదర్శి గోపినాయక్‌కు ఈవిషయాన్ని తెలిపారు. ఆయన వెంటనే గ్రామానికి వచ్చి కార్యాల య ఆవరణలో సంఘటనను పరిశీలించి విషయాన్ని గరిడేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈవిషయంపై కేసు నమోదు చేసుకుని

## హుజూర్‌నగర్ నియోజకవర్గ లిఫ్ట్‌లకు రూ.71.53 కోట్లు మంజూరు



**బెట్టెతండా లిఫ్ట్‌కు రూ.33.83 కోట్లు, నక్కగూడెం లిఫ్ట్‌కు రూ.37.70 కోట్లు**

**మంత్రి ఉత్తమ్ కృషితో తీరనున్న లిఫ్ట్ రైతుల సమస్యలు**





**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పాలకీడు మండలపరిధిలో ఉన్న బెట్టెతండా లిఫ్ట్ స్కీంకు రూ.33.83 కోట్లు, అలాగే చింతలపాలెం మండలంలోని నక్కగూడెం లిఫ్ట్ స్కీంకు రూ.37.70 కోట్లు మొత్తంగా రూ.71.53 కోట్లు మంజూరు చేస్తూ పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. నియోజకవర్గంలోని ఈ రెండు లిఫ్ట్‌ల కింద వేలాదిమంది రైతులు కృష్ణానది నీళ్ల చివరిభూములకు అందక ఇబ్బందులు పడుతున్న విష యంలో స్పందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ఈ నిధులను మంజూరు చేయడంతో రైతుల కళ్లల్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయి. బెట్టెతండాకు లిఫ్ట్ స్కీం కింద విడుదల చేసిన ర.33.83 కోట్లు నిధులతో జాన్‌పహాడ్ మేజర్ ఆర్ 12 కింద 2,041 ఎకరాల చివరి భూములకు నీళ్లు అందుతాయి. అలాగే నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద మంజూరు చేసిన రూ.37.70 కోట్లతో చింత్రియాల మేజర్ కింద ఉన్న కిష్టాపురం, చింత్రియాల, నక్కగూడెం గ్రామాల 3,200 ఎకరాల చివరి భూముల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా చివరి భూముల రైతుల ప్రయోజనం కోసం లిఫ్ట్‌లకు నిధులు మంజూరు చేయడం పట్ల ఆ పార్టీ నేతలు, రైతులు మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యాదాద్రి కొండపైన పర్యటించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య





**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ఆవరణలో పర్యటించారు. కొండపైన భక్తులకు కావాల్సిన మౌలిక సౌకర్యాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిసి కొండపైన పర్యటించి పలు విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ పర్యటనలో గత ప్రభుత్వం యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా అవి ఒక ప్రణాళిక ప్రకారం లేవన్నారు. దీని ద్వారా భక్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ప్రధానంగా భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టాలి అంటే కొబ్బరికాయలు కొట్టే స్థలం లేదన్నారు. ఈ సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టడానికి స్థలం ఏర్పాటు చేయాలని, మెట్ల దారిలో భక్తులు ఇబ్బందులు కలగకుండా షెడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మూత్రశాలాలను పెంచి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని, అదేవిధంగా భక్తులు నిద్రచేయడం కోసం డార్మెంట్ హాల్ కోసం స్థలం పరిశీలించారు. దీంతోపాటు పుష్కరిణిలో నీరు ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా శానిటేషన్ పనులు సరిగ్గా చేయాలని పరిశీలనలో అధికారులను ఆదేశించారు.



## కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వం

**కెఆర్ఎంబి కేంద్రానికి అప్పగిస్తే ఉమ్మడి నల్లగొండ ఎడారి**

**కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి సంఘం నూతన నిబంధనలు**

**తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ ఎంపీల పోరాటం**




**ప్రభాతవార్త,సూర్యాపేట :** కృష్ణ రివర్ మానిటరింగ్ బోర్డు(కేఆర్ఎంబీ)కి శ్రీశైలం, నాగార్జునసాగర్ నదీ జలాల నిర్వహణ బాధ్యతలను కేంద్ర జలశక్తి సంఘానికి అప్పగిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారుతుందని రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగ యాదవ్ ఆరోపించారు. శనివారం సూర్యాపేట జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించడం సిగ్గు చేటు అని అన్నారు. ఇన్నాళ్ళుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఈ విషయాన్ని తమ ప్రభుత్వం వ్యతిరేకించిందని వివరించారు. బచావత్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం తెలంగాణ జలాల వాటా విషయంలో రాజీ పడకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా తెలంగాణ హక్కులు కోల్పోకుండా కృష్ణా నది జలాలను దక్కించుకోవడానికి పోరాటం చేయాలని సూచించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో నిరసన తెలిపి కేంద్ర జనరల్ వనరుల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చామని చెప్పారు. ఇప్పటికే నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వేసిన పొలాలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం కృష్ణా జలాల విషయంలో ఉన్న నిబంధనలను యధాతథంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, పెన్పహాడ్ ఎంపీపీ నెమ్మాది బిక్షం పాల్గొన్నారు.